నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 19 జనవరి 2023



ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

హన్వాడ : మండల కేంద్రంలో టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని బుధవారం టీడీపీ మండల అధ్యక్షులు ఎండి కాశీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీని స్థాపించి పేద ప్రజలకు ప్రభుత్వ పాలన అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అంతేగాక బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లె మొన్న వెంకన్నమండల కార్యదర్శి వెంకటరామిరెడ్డి, మోహన్, బందయ్యాగోపాల్, బాలరాజ్ ,ఆంజనేయులు పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సంక్షేమ నిధి నుంచి లోన్లు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంక్షేమ నిధి నుండి లోన్స్ ఇస్తామని జిల్లా ఖజానా శాఖ ఉపసంచాలకులు బి.కోమల ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లో పనిచేస్తూ ప్రభుత్వ ఖజానా శాఖ నుంచి ప్రతినెల జీతాలు పొందేవారు ఈ లోను అర్హులుగా ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి 6 తేదీ లోపు వనపర్తి నాగర్ కర్నూల్ గద్వాల నారాయణపేట మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని వారు తెలిపారు.

పాలమూరువైపు నేతలచూపు

- ఎంపీ,ఎమ్మెల్యే పదవులపై ఆసక్తి
- బీజేపీ కాంగ్రెస్, బీఎస్పీల నుంచి పోటీ
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రభావం ?

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉద్యమ జిల్లా పాలమూరు నుండి గతంలో తెలంగాణ ఉద్యమం ఊపందుకొంది. రాష్ట్ర సాధన కోసం జరిగే ప్రతి ఉద్యమాన్ని పాలమూరు నుంచి మొదలు పెట్టారు. ఉద్యమ నేపథ్యం కల్గిన ఈ జిల్లా నుండి ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయాలని పలుపార్టీలు భావిస్తున్నట్టు సమాచారం. కాంగ్రెస్ అధినేత పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వచ్చే శాసన సభ ఎన్నికల్లో కొడంగల్ లేక కల్వకుర్తి నుంచి పోటీ చేస్తారని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. గతంలో ఉమ్మడి జిల్లా నుండి జడ్పీటీసిగా, ఎమ్మెల్యేగా ఎమ్మెల్సీగా గెలిచారు. ఈ ఇక్కడి నుండే పోటీ చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

రాజకీయాలు రసవత్తరం

ఉమ్మడి జిల్లాలో ఈసారి రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. ముఖ్యంగా తెలంగాణ మొత్తం ప్రభావితం చేసేవిదంగా ప్రణాళికలు రచిస్తున్నారు. 14 అసెంబ్లీ స్థానాలు రెండి ఎంపి స్థానాలలో విజయం సాదించడంతో పాటు రాష్ట్రంలో పాగా వేసేందుకు పథక రచన చేస్తున్నారు. ఇప్పటికే రాజకీయ పార్టీలు తమ ప్రణాళికలకు పదును పెడుతున్నారు. మార్నింగ్‌వాక్, పాదయాత్రతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై దృష్టి పెడుతున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా.. రాజకీయ రంగు పులుముతున్నారు.



ప్రధానంగా తెలంగాణ బిజేపి పాగా వేయడానికి పడరాని పాట్లు పడుతున్నారు. పార్లమెంటు ఎన్నికలకు ఇంకా ఏడాది ఉండగానే అప్పుడే పావులు కదుపుతున్నారు. పాలమూరు నుండి ఎంపీగా ఈసారి కేంద్ర రక్షణ శాఖామంత్రి అమిత్‌షాను బరిలో దింపాలనే యోచనలో ఉన్నారు.బీజేపీ కోర్ గ్రూపు ఇప్పటికే సంకేతాలు పంపింది. ఇక్కడి నుండి జాతీయ నాయకుడిని రంగంలోకి దింపి తెలంగాణ మొత్తం ప్రభావాన్ని చూపాలన్న లక్ష్యంతో గులాబీ శ్రేణులు పావులు కదుపుతున్నారు. కేంద్రంలో అధికారం నిలబెట్టుకోవాలంటే ఇటువంటి ప్రయోగాలు తప్పవని పార్టీ శ్రేణులు బావిస్తున్నారు. అమిత్ గాకుంటే దేశ ప్రధాని మోడిని అయినా బరిలో దింపి తెలంగాణలో ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. గతంలొ ఇక్కడి నుండి ఎంపిగా కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి బిజెపి నుండి జితెందర్‌రెడ్డి గెలుపొందారు. ఈసారి అదే ఫార్ముల



పాటిస్తున్నారే ప్రచారం జరుగుతోంది. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ప్రవీణ్‌కుమార్ అలంపూర్ లేక అచ్చంపేట నుంచి బరిలో ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ ప్రచారంను మొదలుపెట్టింది. ఇక అధికార టీఆర్ఎస్ సైతం అగ్ర నాయకుడిని పోటీలో దించే అవకాశాలు లేకపోలేదు. ఒక వేల బిజేపి మోడిని ఇక్కడికి తీసుకొస్తే... బిఆర్ఎస్ సైతం రాష్ట్ర ప్రభావితం చేసే నాయకుడుని బరిలో దించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. తెలంగాణ జన సమతి నుండి ఆపార్టీ అధ్యక్షులు కొదండరాంను బరిలో పెడతారనే ప్రచారం ఉంది. ముఖ్యంగా జనసేన, వైఎస్ఆర్‌టిపి నుండి ప్రధాన నాయకుడిని బరిలో దించి రాజకీయాలను మలుపు తిప్పి పార్టీ బలోపేతం చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

ఉద్యమ బాటలో వామపక్షాలు

ఉమ్మడి జిల్లాలో సీపీఐ(ఎం),సీపీఐ,సీపీఐ న్యూడెమక్రసీ, ఆర్‌పిఐ వంటి పార్టీలు ఉద్యమబాటలో

రాజకీయ పార్టీల ప్రధాన నాయకులు ఉమ్మడి పాలమూరుపై దృష్టి పెట్టారు.పాలమూరులో పట్టుసాధించడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు.గతంలో అనేక మంది ఇక్కడి నుండి పోటి చేసి దేశ రాజకీయాలలో చక్రం తిప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలుకొని దివంగత నేత ఎన్‌టీఆర్ వరకు ఈ జిల్లా నుంచి పోటీ చేశారు. ఇక్కడ నుంచి పోటీ చేసిన ఎంపీగా గెలిచి రాష్ట్రాన్ని సాధించారు. అందుకే పాలమూరు జిల్లాను ఎంచుకొని తమ రాజకీయ లక్ష్యాన్ని సాధించాలన్న పట్టుదలతో బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీతో పాటు అధికార పార్టీ నాయకులు సైతం అంచనాలు వేసుకుంటున్నారే చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది.

పయనిస్తున్నారు.ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయలేని పార్టీలను ఎండ గడుతున్నారు. ఉద్యోస్తులకు కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ బద్రత కల్పించాలని ప్రభుత్వాలకు ఉద్యమాల ద్వారా తెలియజేస్తున్నారు. ఉపాది పనులు చూపాలని పెండింగు బిల్లులు ఇవ్వాలని ఆందోళన చేస్తున్నారు. ముఖ్యంగా డబల్‌బెడ్ రూములు , ఫించన్లు, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. 2018లో ప్రకటించిన లక్ష రూపాయల రుణ మాఫి అమలు చేయకపోవడంతో బ్యాంకుల్లో అప్పు రెట్టింపు అవుతున్నాయని వెంటనే రుణమాఫి చేయాలని వీరు కోరుతున్నారు. ఎన్నికలు ఏమోచ్చినా... ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తామని వీరు ప్రజలకు చెబుతున్నారు.

' నేటి నుంచి రెండొ విడత కంటివెలుగు '

నవతెలంగాణ- జడ్చర్ల

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండవ విడిత గురువారం నుంచి ప్రారంభం కానున్నట్లు మెడికల్ అధికారి డాక్టర్ శివకాంత్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు దాదాపు 5నెలల పాటు పట్టణంలో కొనసాగనుందని ఆయన తెలిపారు. రెండు టీమ్ లు ప్రజలకు సేవాలందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 19వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఒకటి , రెండు వార్డులో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఒకటవ వార్డులో ప్రాథమిక పాఠశాలలో , రెండవ వార్డులో ఆరోగ్య ఉపకేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు మున్సిపల్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందించాలని ఆయవార్డులలో కౌన్సిలర్లు ప్రజల కు అవగాహన కల్పించాలని, పరీక్షల సమయంలో క్యూ లైన్ పాటించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చైర్పర్సన్ దొరిపల్లి లక్ష్మీ రవీందర్, వైస్ చైర్పర్సన్ పాలది సారిక రామ్మోహన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు కమిషనర్ షైక్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాజపూర్‌కు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ- రాజాపూర్

గురువారం రాజాపూర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రభుత్వస్పత్రిలో కంటి వెలుగు కార్యక్రమం, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, మండల జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొనేందుకు హజరౌతున్నట్టు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. కావున రాజపూర్ మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ సైనికులు, పత్రికా మిత్రులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. రాజాపూర్ గ్రామ పాలకవర్గం రాజాపూర్ గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కొప్పేరి బచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్, వార్డు సభ్యులు కోఆప్షన్ మెంబెర్లు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్‌దే కీలక పాత్ర

- కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అక్తర్
- పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడికి ఘన సన్మానం



నవతెలంగాణ - మహబూబ్ నగర్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో యువజన విభాగం కీలకపాత్ర పోషించాలని కాంగ్రెస్ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్ అఖ్తర్ అన్నారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన మహ్మద్ సల్మాన్ ను బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జహీర్ అక్తర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇప్పటి ఎంతోమంది సీనియర్ నాయకులు ఒకప్పుడు యువజన కాంగ్రెస్ నుంచి వచ్చినవారేనని అన్నారు. పట్టణంలో యువజన విభాగాన్ని మరింతగా పటిష్టం చేయాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖాజా అజ్మత్ అలీ, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీజ్. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్ అహ్మద్, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు అలీం, పీర్ సాధిక్, అలీ, జహీర్, ఫక్రు, శివ తదితరులు పాల్గొన్నారు.


' నిజాం సేవలు మరువలేనివి '



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలకు నిజాం నవాబులు అందించిన సేవలు మరువలేవని పలువురు మదర్సా వైస్ ప్రిన్సిపల్ అలీమా రయీస్ సుల్తానా అన్నారు. జిల్లా కేంద్రం షాసాబ్ గుట్టలోగల మదర్సా దారుల్ ఉలూమ్ అరెబియా లిన్ బనాత్ (బాలికల)లోని రాబియా బస్రీ హాల్లో బుధవారం 8వ నిజాం ముకర్రంజా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ నిజాం ముకర్రంజా స్వర్గప్రాప్తి కోసం ప్రత్యేక ప్రార్థనలు, ఖురాన్ పఠనం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిజాం చక్రవర్తులు తమ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడ్డారని అన్నారు. వేలాది కోట్ల ఆస్తులు ఉన్నప్పటికీ 8వ నిజాం ముకర్రంజా అతి సాధారణ జీవితాన్ని గడిపినట్లు తెలిపారు. ఆయన మరణం తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో మదర్సా వైస్ ప్రిన్సిపాల్ అలీమా రయిస్ సుల్తానా. అకాడమిక్ డైరెక్టర్ సాజిదా బేగం, టీచర్లు సల్మా సుల్తానా, హంసా బేగం. రేష్మాబేగం, హాఫిజా రహీమున్నిసా. హాఫిజా యాస్మిన్ బేగం, మహేర్ జహా, ఉమ్మెహాని, షబానాబేగం, తహా మీన్ బేగం, నస్రీన్ ఉన్నిసాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ - బాలానగర్

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు బక్క నర్సింలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలుగు రాష్ట్రాలలో టీడీపీ పైనే ప్రజలు మక్కువ చూపుతున్నారని తెలిపారు. ఆయన వెంట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జుర్కు భీమయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య గౌడ్, మాజీ లాలూ నాయక్ ,మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి కంటి వెలుగు

నవతెలంగాణ- హన్వాడ

.హన్వాడ సలోనిపల్లి గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం నేటి నుంచి ప్రారంభిస్తారని మండల పరిషత్ అధ్యక్షులు ఏ బాలరాజ్ తెలిపారు. అదేవిధంగా టంకర గ్రామంలో జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి హాజరై ప్రారంభిస్తారని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

సంక్షేమ పథకాలపై కళాజాత

నవతెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని పూలు పోనిపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్, సమాచార శాఖ ఆదేశాలతో తెలంగాణ కళాసారధి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన బుధవారం కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి కోసిగి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. కరోనా వ్యాక్సిన్ వినియోగము పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణ ,ప్రత్యేకంగా కంటి వెలుగు పథకం పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తుందన్నారు. ప్రతి గ్రామ గ్రామాన కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పించడం వల్ల ప్రజలు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండేందుకు దోహదపడుతుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి గోపాల్ ,ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ, టీచర్ చంద్రకళ, ఆశా కార్యకర్త సునీత, కళాజాత బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బతికే భారం

- నెత్తిన మూట సంకలో పాప
- వాడవాడలో తిరుగుతూ అమ్మకాలు.

నవతెలంగాణ- బాలానగర్



మహబూబ్‌నగర్ జిల్లాలో బతుకు దెరువు కోసం కర్నూలు జిల్లా వాసులు పం పిల్లల బట్టలను అమ్ముకోవడం చేశారు. ప్లాస్టిక్ బిందెలు అమ్మటం లాంటి పలు వస్తువులను అమ్ముకొని జీవనం గడుపుతున్నట్టు తెలిపారు. కర్నూలు జిల్లాలో సరుకులు తెచ్చుకొని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌ల నిలువ చేసుకొని నియోజకవర్గంలోని పలు ప్రాంతాలతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా రోజువారి కూలీల వస్తువులను అమ్ముకుంటున్నారు. కొందరు గాజు పాత్రలు మరికొందరు సూదులు. కంటలు. మరికొందరు బట్టలు ప్లాస్టిక్ బిందెలు.వారికి నచ్చిన వస్తువులతో గ్రామాలలో తిరిగి అమ్ముకొని సాయంత్రం వరకు విలువ చేసిన స్టాక్ వద్దకు చేరుకుంటున్నట్లు తెలిపారు. నెత్తిన మూట సంకలో పిల్ల బతికే భారంగా మారిందని తెలిపారు

నాడు రోలు రోకలి.. నేడు మిక్సీలు

- రోగాల బారిన పడుతున్న జనానికం
- తగ్గుతున్న పని భారం ?

నవతెలంగాణ- బాలానగర్



ప్రజలు రోజురోజుకు సునా యాసనంగా కష్టపడకుండా తినడానికి మహిళలు నాడు రోకలి రోలతో దంచుకొని నూరుకొని తినేవారు నేడు మందుల తిండితో తింటూ మిక్సీలతో కుక్కర్లు తో వాడుతూ సినిమాలకు సీరియల్లకు ఉన్నంత దృష్టి నేడు తినుబండారాల పైన తగ్గించినట్లు తెలిపారు.మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో ఓ గిరిజన మహిళ తాను రోలు రోకలితో కారము ఎల్లుల్లి దంచుకొని తింటున్నట్లు తెలిపారు. నేడు మహిళలు మిక్సీల కుక్కర్లు చపాతీలకు అలవాటు పడి రోజుకు రోగం తెచ్చుకుంటున్నారు. ఆనాటి తిండి పైన నేడు తినలేకపోతున్నట్లు తెలిపారు. హోటల్ తినుబండారాలకు ఎక్కువగా మటన్. చికెన్ బిర్యానీ. రోడ్డుపైన పూరి ఇడ్లీ వడ ఉప్మాలు తెచ్చుకొని టిఫిన్లు చేస్తున్నారు. నాడు జొన్న రొట్టె తింటూ అంబాలి గంజి తాగే వారండబ్బుకు విలువ లేకుండా పోతుందని గిరిజన మహిళ తెలిపింది.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని నందారం గ్రామానికి చెందిన మొల్గర పరుశరాములు (40) ఈనెల 8 వ తేదీన మరణించారు.వారి మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపిన పరుశరాములు దశదినకర్మ ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని బాలానగర్ మండల యువత అధ్యక్షులు సుప్ప ప్రకాష్ అభిమన్యు యువసేన సభ్యుల ద్వార అందించారు. కార్యక్రమంలో నందారం గ్రామ సర్పంచ్ మొల్గర ఉమాకాంత్,ఉప సర్పంచ్ నల్లవొళ్ళ సత్యనారాయణ రెడ్డి,బాలానగర్ మండల ఏఎం సి డైరెక్టర్ సభావట్ కిషన్ నాయక్,నందారం టిఆర్ఎస్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ మొల్గర శ్రీకాంత్,బాదేపల్లి రమేష్,మొల్గర నర్సింలు,శ్రీను,మొల్గర జంగయ్య, జగన్, భాస్కర్, నాగరాజు,మొల్గర శ్రీకాంత్, పరుశరాములు ఉన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల స్కానింగ్ జాగ్రత్తగా నిర్వహిస్తాం

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల స్కానింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు ఆదేశించారు.బుధవారం ఆయన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాంలోని ఈవీఎంల స్కానింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఈవీఎంల పై ఉన్న బార్‌కోడ్ స్కానింగ్‌తో ఈవీఎంల సమాచారం మొత్తం కేంద్ర ఎన్నికల సంఘం ఆన్‌లైన్ నిక్షిప్తమవుతుందన్నారు. దీనివల్ల ఏ ప్రాంతంలో ఎన్ని ఈవీఎంలు ఉన్నది ఎన్నికల సంఘం గుర్తించేందుకు సులువుగా ఉంటుందని తెలిపారు. ఈవీఎంల స్కానింగ్ ప్రక్రియను ఆయన పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున సాయిబాబా, బీజేపీ నుంచి రాజేందర్‌రెడ్డి ,సీపీఐ నుంచి బాలకిషన్, అడ్డాకుల తహసీల్దార్ కిషన్, నవాబ్‌పేట తహసీల్దార్ రాజేందర్ రెడ్డి, ఎఫ్‌సెక్షన్ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం నుంచి అఖిల ప్రసన్న ,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగా.. కౌన్సిల్ సమావేశమా..?

- ప్రభుత్వ పథకానికి కనీస ప్రచారం కూడా చేయరా..!
- కమిషనర్ చైర్మన్ల రూటే సెపరేట్

నవ తెలంగాణ-జడ్చర్ల

ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న కంటి వెలుగు పథకానికి కనీస ప్రచారం కూడా చేయకుండా అత్యవసర కౌన్సిల్ సమావేశం పేరుతో జడ్చర్ల మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం ముగించిన తీరు పలు విమర్శలకు తావిస్తోంది. గతవారం జరగాల్సిన సాధారణ సమావేశం వాయిదా పడడంతోనే కమిషనర్ చైర్పర్సన్లు అత్యవసర కంటి వెలుగు సమావేశం పేరుతో కేవలం తమకు అనుకూలంగా ఉన్న కొంతమంది పాలకవర్గంతోనే సమావేశం ముగించి చేతులు దులుపుకున్నట్లు కొందరు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే జడ్చర్ల మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడి దాదాపు 20 నెలలు కావస్తున్న ఇప్పటి వరకు చైర్ పర్సన్ కానీ కమిషనర్ కానీ మున్సిపాలిటీకి వచ్చిన నిధుల



గురించి గానీ చేస్తున్న ఖర్చుల గురించి అభివృద్ధి గురించి కానీ కనీసం పాలక వర్గం ఏర్పడ్డాక పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి కూడా ఒక సమావేశం పెట్టిన ప్రజలకు చెప్పలేదంటే పాలకవర్గం. కమిషనర్ ల చిత్తశుద్ధి ప్రజలకు జవాబుదారితనం ఏపాటిదో ఇట్టే అర్థం అవుతుంది. 2021వ సంవత్సరంలో పురఎన్నికల సమయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దాదాపు 40కోట్ల నిధులు తీసుకోచినట్టు పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు ఎన్ని నిధులు అభివృద్ధి కి ఖర్చులు చేశారో కూడా ఇప్పటి వరకు ప్రజలకు కనీస సమాచారం కూడా లేదు. ఇక మున్సిపాలిటీ లో ప్రతి సంవత్సరం వసులవుతున్న ట్యాక్సీల గురించి కూడా ఎవరికి చెప్పక పోవడం చూస్తుంటే అసలు మున్సిపాల్టీలో ఎం జరుగుతుందో అర్థం కావడం లేదని పాలక వర్గం లోని కొందరు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.

ప్రెస్ ఎందుకు రావొద్దు



మున్సిపాలిటీ లో జరుగుతున్న సమావేశాలకు ప్రెస్ మీడియా రావొద్దని కమిషనర్ చెప్పడం విస్మయానికి గురిచేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మున్సిపాలిటీ చట్టంలో ప్రజల చేత ఎన్నుకోబడని వారు ఎవరు కౌన్సిల్ సమావేశాలకు రావొద్దు అని ఉంది అంటూ చెప్తూ సమావేశంలో ఎం జరుగుతుందో ప్రజలకు తెలియకుండా పోతుంది.బుధవారం జరిగిన సమావేశంలో కంటి వెలుగు కార్యక్రమంలో తీసుకుంటున్న చర్యలు ఏంటో కూడా తెలియకుండా పోయింది. ఇప్పటికైనా చైర్ పర్సన్, పాలక వర్గం కమిషనర్ లు పారదర్శకత చాటుకునేందుకు అయిన సమావేశాలకు ప్రెస్ ను అనుమతి ఇస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు..

నర్సరీలకు దిక్కెవ్వరు?

- నర్సరీ దాటకుండానే ఎండిన మొక్కలు
- అధికారుల కాకిలెక్కలు ?
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ- నర్వ

నర్వ మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో ఒక్కొక్క గ్రామ పంచాయతీ పరిధిలో ఒక్కొక్క నర్సరీని ఏర్పాటుచేసి మొక్కలను పెంచారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో 5 లక్షల 16 వేల మొక్కలను పెంచారని అధికారుల లెక్కలు చేప్తున్నారు.నర్సరీల్లో పెంచిన మొక్కలను ముందుగా తయారు చేసుకున్న ప్రణాళిక ప్రకారం గ్రామానికి 20వేల చొప్పున మొక్కలు సరఫరా చేసి ఖాళీ స్థలాల్లో నాటించాలని నిర్ణయించారు. ఇందులో 8వ విడత హరిత హారంలో భాగంగా నాటేందుకు 2 లక్షల 45 వేల మొక్కలను నాటినట్లు అధికారుల రికార్డుల్లో



పేర్కొన్నారు. ఈ మొక్కలను సంరక్షిం చేందుకు ఒక్కొక్క నర్సరీకి ఒక్కొక్క వన సేవకున్ని ప్రభుత్వం నియమించారు. వన సేవకులకు ఒక్క రోజుకు 245 రూపాయలు చెల్లించారు.నర్సరీలో మొక్కలను పెంచడంతోపాటు వాటిని సంరక్షించి నాటేంత వరకు చూడాల్సిన బాధ్యత వన సేవకులు. గ్రామపంచాయతీల పైన ఉన్నది.5లక్షల 16 వేల మొక్కలను పెంచి 2 లక్షల 45 వేల మొక్కలను నాటగా ఇంకా 2 లక్షల 71 వేల మొక్కలు నర్సరీలో ములుగుతున్నాయి.కొన్ని గ్రామాల నర్సరీలలో సంరక్షణ సరిగా లేకపోవడంతో వేలాది మొక్కలు ఎండిపోయి దర్శనమిస్తున్నాయి.అధికారులు ఎంత బాధ్యత రాహిత్యంగా,నిర్లక్షంగా వ్యవహరించారో తెలుస్తోంది.

ఎండిన నిర్లక్ష్యం ?

ఎండిన మొక్కల నిర్లక్ష్యానికి నిలువుటద్దం ఈనర్సరీ.మండలంలోని జంగం రెడ్డిపల్లి గ్రామంలో రైతు మెట్ల కాశీమప్ప పొలంలో ఈజీఎస్ పని గుర్తింపు సంఖ్య 70609 తో 1 లక్ష 84 వేల వ్యయంతో 20 వేల మొక్కలను పెంచేందుకు నర్సరీని ఏర్పాటు చేశారు.కానీ మొక్కలను గ్రామ పంచాయతీకి,ఇండ్లకు పంపిణీ చేయగా ఇంకా



అధికారుల పర్యవేక్షణ లోపం సిబ్బంది పట్టింపులేని తనం.. వెరసి వేలాది మొక్కలు ఎండిపోయి ఎందుకు పనికి రాకుండా పోయా యి.పచ్చదనం పెంచేందుకు నర్సరీల ఏర్పాటు కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చిస్తుండగా అధికారులు,ఇజిఎస్ సిబ్బంది నిర్ల క్షానికి నర్వ మండలం లోని నర్సరీ లో వందలాదిగా ఎండి పోయిన మొక్కలు సజీవ సాక్షంగా నిలుస్తున్నాయి.హరితహారంలో భా గంగా నర్సరీల్లో లక్షలాది మొక్కలు పెంచి హరిత హారంలో పంపిణీ చేసి నాటినట్లు అధి కారులు ప్రభుత్వానికి కాకి లెక్కలు చూపించగా,నర్సరీల్లో అంత పెద్ద మొత్తం లో ఎండిపోయిన మొక్కలు ఎలా ఉన్నా యనేది ప్రశ్నార్థకంగా మారింది.

వేలాది మొక్కలు నర్సరీ లోనే ఎండిపోయి దర్శన మిస్తున్నాయి. నర్సరీల నిర్వాహకుల లోపంతో, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే వేలాది మొక్కలు ఎండిపోయి వృధాగా పడి ఉన్నాయి. మొక్కలను పెంచా లన్న ప్రభుత్వ లక్ష్యం మంచిదే అయిన నిర్వాహకులు అలసత్వం అధికారుల నిర్లక్ష్యంతోనే మొక్కలు నర్సరీలలో ఎండిపోయి దర్శన మిస్తున్నాయి.

పదివేల మొక్కలు పెంచుతున్నాం

ఈ సంవత్సరానికి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో పదివేల మొక్కలను పెంచడానికి ఏర్పాట్లను చేస్తున్నాం.గ్రామాల్లోని నర్సరీలలో బ్యాగ్ ఫిల్లింగ్ (కవర్లకు మట్టిని, ఎరువులను నింపడం) పూర్తయినది. విత్తనాలు వస్తే రెండు మూడు రోజుల్లో నాటారు. వీటిలో 50 శాతం మొక్కలను గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సి ఉంటుంది.మిగతా 50 శాతం ఇతర మొక్కలను పెంచి గ్రామపంచాయతీకి ఇవ్వాల్సి ఉంటుంది.

.ఏపిఎం మొగులప్ప,నర్వ మండలం



చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.50వేల విరాళం

మహబూబ్‌నగర్ డెస్క్ : తాటిపాముల గ్రామంలోని చౌడేశ్వరి దేవి ఆలయానికి దివంగత మొగులమ్మ,చంద్రయ్య పేర్లమీదుగా వారి కుమారులు ఆడెం యాదయ్యయాదవ్, ఆడెం సత్యం యాదవ్‌లు రూ.50,116లను బుధవారం అందజేశారు. తాటిపాముల సర్పంచ్, ఆడెం లక్ష్మీనారాయణ యాదవ్, తోగట వీర క్షత్రియ సేవాసంఘం సభ్యులకు అందజేశారు. తాటిపాముల సర్పంచ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతమ్మ వెంకటయ్యనాయుడు, ఉపసర్పంచ్ కురుమన్న, వార్డు మెంబర్, ఆంజనేయులు, తోగట వీర క్షత్రియ సంఘం సభ్యులు రాజు, రామచంద్రయ్య, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేత



నవతెలంగాణ - కొత్తకోట

కొత్తకోట పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ నేషనల్ హైవే రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఛత్రపతిశివాజీ విగ్రహ ఏర్పాటుకు ఆరోగ్య వాకింగ్‌క్లబ్ సభ్యులు శివాజీ విగ్రహ కమిటీ సభ్యులకు రూ.26వేల నగదు బుధవారం అంద జేశారు. ఈ సందర్భంగా వాకింగ్ క్లబ్ సభ్యులకు ఛత్రపతి శివాజీ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ క్లబ్ సభ్యులు శేఖర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, కదిరే రాములు, బాల్‌రెడ్డి, గుంతశివ, ఆంజనేయులు, బాలస్వామి, ఎల్లస్వామి పాల్గొన్నారు.

విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

- 'కంటి వెలుగు' అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా





నవ తెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'కంటివెలుగు' శిబిరాలలో ప్రజలందరూ విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమము ఈ రోజు ఖమ్మం జిల్లాలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కంటివెలుగు శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో గురువారం ఉదయం 9గంటలకు కంటివెలుగు శిబిరాలు ప్రారంభ మవుతున్నందున జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రజలందరూ కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జిల్లా జనాబా 5 లక్షల 77 వేల 758 మందికి గానూ 18 సంవత్సరములు నిండిన 4 లక్షల 52 వేల 968 మందికి పరీక్షలు నిర్వహించడం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీలలో 22 బృందాలను, 80 మున్సిపాలిటీ వార్డులలో 6 బృందాలను మొత్తం (28) బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కంటివెలుగు పరీక్షలలో ప్రతి స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసినట్లు వివరించారు. ఇందుకోసం ఈ నెల 11న జిల్లా మంత్రి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారుల అవగాహన సదస్సు నిర్వహించుకోవడం జరిగిందని, అలాగే మండల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకొని, గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాల పట్ల అవగాహన కలిగించడం జరిగిందన్నారు. కంటివెలుగు టీములో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక ఆప్టోమెట్రిస్ట్, ఒక మెడికల్ సూపర్వైజరు, ఒక డేటా ఎంట్రీ ఆపరేటరు, ఇద్దరు ఆశా సిబ్బంది, ఇద్దరుఏఎన్ఎం. సిబ్బంది ఉంటారని వివరించారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు పరీక్షల సమాచారం ప్రజలకు తెలియచేసేందుకు, పూర్తి షెడ్యూల్డు వివరాలతో గ్రామాల్లో ఇంటింటికీ కంటి వెలుగు ఆహ్వాన పత్రికలు పంచుతున్నట్లు, అలాగే టాం.. టాం .. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఐదు టేబుల్స్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తారని మొదటి టేబుల్ ద్వారా రిజిస్ట్రేషన్, రెండవ టేబుల్ ద్వారా కంటి పరీక్ష, మూడవ టేబుల్ లో మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎం సిబ్బంది బీపీ, ఇతర మెడికల్ హిస్టరీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. నాలుగవ టేబుల్ ద్వారా ఆటో రిఫ్రాక్టర్ మెషిన్ ద్వారా ఆప్టోమెట్రిస్ట్ కళ్ల పరీక్ష నిర్వహిస్తారని, ఐదవ టేబుల్ వద్ద అవసరమైతే రీడింగ్ గ్లాసెస్ ఇస్తారని, వెంటనే యాప్ లో డేటా అప్డేట్ చేస్తారని వివరించారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమైన వారికి పది హేను రోజుల్లో ఆశా సిబ్బంది ద్వారా ఇంటికే పంపించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే 24,537 రీడింగ్ గ్లాసెస్ జిల్లాకు చేరుకున్నాయని, వీటిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపడం జరిగిందని, అలాగే కంటి వెలుగు మెటీరియల్ కూడా పీహెచ్‌సీలకు పంపడం జరిగిందని తెలిపారు. కేంద్రాలలో వచ్చిన వారికి కుర్చీలు, త్రాగునీరు, టాయ్లెట్స్ వసతులు కల్పించడం జరిగిందని, అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్ర్యాలలో రద్దీ లేకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటూ ఉదయం కొంత మంది, సాయంత్రం కొంత మంది ఏర్పాటుతో రోజూ దాదాపు గ్రామీణ ప్రాంతాలలో 300, పట్టణ ప్రాంతాలలో 400 మందికి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరినీ కంటి వెలుగులో భాగస్వామ్యం చేయడం జరిగిందని, ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రతి రోజూ తనిఖీ చేస్తారని, మండల స్పెషల్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లు కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. కంట 'వెలుగు పరీక్షకు వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్‌కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం, సహకారంతో జిల్లాలో నిర్వహించే కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకొని కంటి జబ్బులను దూరం చేసుకోవాలన్నారు.

నేటినుంచి 'కంటివెలుగు'

నవ తెలంగాణ - వనపర్తి రెండో విడత "కంటి వెలుగు" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం ఉదయం 08.30 గంటలకు వనపర్తి పట్టణంలోని బాల భవన్లో 'కంటివెలుగు' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఉదయం 09.00 గంటలకు గోపాల్‌పేట పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'కంటివెలుగు' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఖానాపురం గ్రామానికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విచ్చేస్తున్నట్లు భారత్ రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న 'కంటివెలుగు' శిబిరాన్ని గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఆయన ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మున్సిపాలిటీ, మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు , ముఖ్య కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

'కంటి వెలుగు'పై ముమ్మర ప్రచారం



నవతెలంగాణ - ఆత్మకూర్

మున్సిపాలిటీ పరిధిలోని కానాపురం గ్రామం ఒకటోవార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వైద్య శిబిరంపై కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కంటి వెలుగు' కార్యక్రమంలో 18ఏళ్ల పైబడిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, డాక్టర్ రంజిత్ కుమార్, ఆరోగ్య సూపర్వైజర్లు సామ్రాజ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి హజీజ్ అహ్మద్‌ఖాన్



నవ తెలంగాణ - వనపర్తి

కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి హజీజ్ అహ్మద్‌ఖాన్ సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధికంగా కేసులు పరిష్కారమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిమినల్, సివిల్, ఎక్సైజ్ కేసులు, భార్గనింగ్, ప్లే భార్గనింగ్ కేసులన్నీ కల్పించాలని కోరారు. లోక్ అదాలతో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులు ఇద్దరు విజయం సాధించినట్లు అవుతుందని పేర్కొన్నారు. లోక అదాలతో ఇచ్చిన తీర్పులకు కక్షిదారులకు అప్పీలు చేసుకునే అధికారం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రజిని, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి రవికుమార్, జిల్లా ఎస్పీ అపూర్వరావు, డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో కోతులగిద్ద గ్రామస్తుల చేరిక

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని కోతులగిద్ద గ్రామానికి చెందిన గ్రామస్తులు గద్వాలలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో నూతనంగా చేరిన ఆంజనేయులు, మునెప్ప, కేబీ. ఆంజనేయులు, రంగన్న, కర్రెప్ప, కృష్ణ, జమ్మన్న, రంగస్వామి, గోవిందులను గొంగళ్ల రంజిత్ కుమార్ శాలువాతో సన్మానించారు. అనంతరం గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,పేద వర్గాల తరపున నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రశ్నించే గొంతుకగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బహుజనులందరూ సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, కోతులగిద్ద గ్రామ అధ్యక్షుడు వీరేష్, రాము, రామకృష్ణలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులందజేత



నవ తెలంగాణ - ఆత్మకూరు

మున్సిపల్ కేంద్రంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన ఇద్దరికీ, మండలంలోని మోట్లంపల్లి , పిన్నెంచర్ల, గ్రామాలకు చెందిన ఒక్కొక్కరికీ మొత్తం నలుగురికి సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేపట్టారు. చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సూచన మేరకు చెక్కుల పంపిణీ చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, ఆత్మకూరు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాసన్న, ఆయా గ్రామాల టీఆర్ఎస్ అధ్యక్షులు, లబ్ధిదారులు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

- టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్

నవతెలంగాణ - పెబ్బేరు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్‌గౌడ్ అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అన్నారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షుడు గౌల్డ్ బాల స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, ఆంజనేయులు , కురుమన్న, యదగిరి గౌడ్ , ఎల్లగౌడ్ , అఖిల్ పాల్గొన్నారు.



పెబ్బేరులో..

ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలి

అమరచింత : నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని అమరచింత మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి పీ. తిరుమలేష్, మండల అధ్యక్షుడు మనోహర్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో సీఎంగాఆయన అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళల అభివృద్ధికి మహిళా గ్రూపుల ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి ఎస్ దాసు, టీఎన్టియూసీ రాష్ట్ర నాయకులు అబ్రహం, కౌన్సిలర్ లావణ్య, మండల ఉపాధ్యక్షుడు నసీర్, మాజీ వార్డ్ మెంబర్ గోపాల్ యాదవ్, హమాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరచింతలో..

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ రహదారిలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్‌రెడ్డి చేయించిన 2023 క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ కట్టేల మండి రాములు వెంకటేష్ , జూరాల తిరుపతయ్య ,కుమార్, కొత్తూరు వెంకటేష్ , వెంకటన్న ముదిరాజ్, భాషన్న కానాపురం లచ్చన్న గౌడ్ పాల్గొన్నారు.

ఘన నివాళి

కొత్తకోట : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కొత్తకోట చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ టీడీపీ నాయకులు కృష్ణారెడ్డి, బాల్కొండ యాదవ, ఎండీ గఫార్,ఎం కిషన్ నాయక్, జనార్దన్‌సాగర్, ప్రేమ దానం, భాస్కర్, అభిమన్యుడు, గోకరయ్య, మధుసూదన్ రెడ్డి , ఎండీ సుల్తాన్, సీతారాములు, దేవదానం, పీ శ్రీను మేస్త్రి, వెంకటయ్య,జనార్దన్ గౌడ్, బాలరాజు శాఖ,కొత్త రాములు, ఎం. నాగేంద్రం, సత్యనారాయణ, చాకలి నాగరాజ్, ఆర్ శ్రీనివాసులు, నరేందర్‌రెడ్డి,బొబ్బరయ్య,నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో



కొత్తకోటలో..

రహదారి పనులకు శ్రీకారం



నవతెలంగాణ - పెబ్బేరు

పురపాలక కేంద్రలో తాత్కాలిక రహదారి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, కమిషనర్ జాన్ కృపాకర్‌లు బుధవారం శ్రీకారం చుట్టారు. పెబ్బేరు పట్టణ పరిధిలో వైభవంగా జరిగే చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు ఇబ్బంది కల్గకుండా ఈ పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దారి కెనాల్ మీదుగా విలేకరుల భవన సముదాయం, సంతదారి గుండా భాగ్యలక్ష్మి హెూటల్ వరకు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి , మున్సిపల్ కమిషనర్ జాన్ కృపాకర్, మున్సిపల్ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, రమేష్ నాయుడు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'పూర్తిస్థాయిలో నీరందించాలి'

మహబూబ్‌నగర్ డెస్క్ :ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు సాగు చేసే పంటలకు పూర్తిస్థాయిలో నీరందించాలని జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ కోరారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. జూరాల ప్రాజెక్టు కింది ఆయకట్టుకు, బీమా నెట్టెంపాడు కాలువలకు నీళ్ల ఇప్పటికే వారబందీ పద్ధతిలో నీళ్ల అందిస్తున్నప్పటికీ జూరాల ప్రాజెక్టులో ఇప్పటికే ఐదు ఫీట్లు తగ్గాయని అధికారులు వివరించినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో వేసుకున్న పంటలు ఎండిపోకుండా వారంలో మూడ్రోజులు హాలిడే, నాలుగు రోజులు కాలువల ద్వారా నీరు వస్తుంది అని చెప్పి అది కూడా అమలుకాని పరిస్థితుల్లో ఉండడంతో రైతులు దిక్కుతోచని స్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెబ్బేరు మండలంలోని సుగూరు,బునాదిపూర్ శ్రీరంగాపూర్ మండలంలోని జానంపేట తదితర గ్రామాల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వనపర్తి జిల్లా యంత్రాంగం ఈ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో నీరందించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ - ఆత్మకూర్

మున్సిపాలిటీ పరిధిలోని ఖనాపురంలో గత రెండ్రోజుల క్రితం మృతి చెందిన మహమ్మద్ కుటుంబాన్ని వార్డ్ కౌన్సిలర్ చెన్నయ్య బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఐదు వేల ఆర్థిక సాయం చేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు కౌన్సిలర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహేందర్,రాజు,సుధాకర్, వేణుగోపాల్ ,చంద్రశేఖర్, నాగరాజు పాల్గొన్నారు.

తిపుడంపల్లి పీహెచ్‌సీ వైద్యులుగా ప్రత్యుష



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని తీపుడంపల్లి పీహెచ్‌సీకి కొత్తగా డాక్టర్‌గా ప్రత్యుష పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు సర్పంచ్ బుచ్చన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలకు డాక్టర్ రాయచూరు ప్రత్యూష నియామకమైనట్లు పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరుతూ స్వాగతం పలికారు. కార్య క్రమంలో గ్రామ పెద్దలు విష్ణువర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వీరేశలింగం, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ సీనియర్స్ బాలుర జిల్లా జట్టు ఎంపికలు

నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో ఈ నెల 20న జిల్లా సీనియర్స్ వాలీబాల్ బాలుర జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వంకేశ్వరం నిరంజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు తమవెంట ఒరిజినల్ ఆధార్‌కార్డు ధ్రువపత్రాన్ని తీసు కురావాలని, ఈ ఎంపికలకు వచ్చే క్రీడాకారులందరూ తమ సొంత కిట్టుతో ఉదయం తొమ్మిది గంటలకు జిల్లాపరిషత్ క్రీడమైదానానికి చేరుకోవాలన్నారు. వివరాలకు 8331903165, 9493450450 సంప్రదించాలన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు సన్మానం



నవతెలంగాణ - ఊరుకొండ

మండల జెడ్పీటీసీ సభ్యురాలు శాంతకుమారి రవీందర్.. జెడ్పీచైర్ పర్సన్‌గా నియామకమైన తర్వాత మొట్టమొదటిసారి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గువ్వవరప్రసాద్, ఉపాధ్యక్షుడు పయ్యావుల జంగయ్య శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాజకీయ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని.. మండలఅభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాలకు అండగా డీఎన్ఆర్

• కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి (డీఎన్ఆర్) అండగా నిలబడుతున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని మాధారంగామానికి చెందిన సాకలి శివయ్య(50), గుడిగానిపల్లికి చెందిన కొమ్ము నారాయణ(50) అనారోగ్యంతో బాధపడుతూ ఆకస్మికంగా మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ ధ్యాప నిఖిల్‌రెడ్డి బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో గుడిగానిపల్లి సర్పంచ్ రజితకృష్ణయ్య, తిరుపతయ్య, వీరస్వామి, బాలస్వామి, సత్తయ్య, కే.ఇదయ్య, రవి, మాధవ్, బంగారు, చంద్రమౌళి, వెంకటేష్, గణేష్, శ్రీనివాస్, కిష్టయ్య, శేరిబాబా, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ -కందనూలు

దావత్ ఏ ఇస్లామీ హింద్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దావత్ ఏ ఇస్లామి అనుబంధ సంస్థ గరీబ్ నవాజ్ ఫౌండేషన్ ద్వారా కమిటీ బాధ్యులు ముహమ్మద్ నిరంజన్ బాబా అత్తారి, సయీద్ హస్సన్ అత్తారి,ముహమ్మద్ హబీబ్ అత్తారి, ముహమ్మద్ అన్వర్ అత్తారి, ముహమ్మద్ జాకీర్ అత్తారి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఫుట్ పాత్ లు, బస్టాండ్,దుకాణాల ముందు చలిలో ఇబ్బంది పడుతున్న పేదలను గుర్తించి వారికి దుప్పట్లను అందించారు. గరిబ్ నవాజ్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు బాబా అత్తారి తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అహ్మదుల్లా ఖాన్ పాల్గొన్నారు.

దళిత గిరిజన ఆత్మగౌరవ సభ స్థల పరిశీలన

నవతెలంగాణ -బిజినేపల్లి

మండల కేంద్రంలోని ఈనెల 22/1/2023 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ స్థలాన్ని పరిశీలించడానికి విచ్చేసిన డాక్టర్ మాజీ మంత్రివర్యులు నాగం జనార్దన్ రెడ్డి నాగం శశిధర్ రెడ్డి వారితోపాటు డిసిసి ప్రధాన కార్యదర్శి అర్థం రవి నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు నాగర్ కర్నూల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడదల రాము బిజినేపల్లి ఉపసర్పంచ్ మిద్దె రాములు అహ్మద్ ఈశ్వర్ వేణు మేతరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- తెలకపల్లి

మండలంలోని పెద్దపల్లిలోని శ్రీ బుగ్గవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ బుధవారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ చటమోని అనసూయ సుధాకర్ తెలిపారు. ఆలయ చైర్మన్‌గా జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్‌గా చట్టమని సుల్తానులతోపాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారేడు జయరాం, ఎంపీటీసీ విజయలక్ష్మి వెంకటయ్యగౌడ్, సత్యపాల్‌రావు, కేశవులుగౌడ్, పెద్ద పల్లి బంగారయ్య, ఏదుల మురళి, శ్రీనివాసరావు, కృష్ణకుమార్, బీరెడ్డి సంతోష్‌రెడ్డి, సుఖవట్లవినోద్ కుమార్, వార్డ్‌నెంబర్లు రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా కసిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- కల్వకుర్తి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం కల్వకుర్తి నియోజకవర్గంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని కామనగల్లు కడ్తాల్, వెల్దండ, మైసిగండి తదితరచోట్ల అధికారపార్టీ నాయకులు ఎమ్మెల్సీ అనుచరులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో మాజీసర్పంచ్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందర్భంగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలలో నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

ఎమ్మెల్సీని సన్మానించిన లయన్స్ క్లబ్ నాయకులు

కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనను లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి నాయకులు ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు రమేష్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ తదితరులు శాల్వా కప్పి సత్కరించారు.

నవ తెలంగాణ- వెల్దండ

మండల కేంద్రంలో బుధవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వెల్దండకు వచ్చిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీకసిరెడ్డి పేరిట ఉన్న కేక్‌కట్ చేసి టీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చురామకృష్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజీవ్ కుమార్, యా దవ్, ఎంపీటీసీ చిట్టి కార్డ్‌రామ్, సర్పంచ్‌లు రామచంద్రారెడ్డి, బుజ్జి సాజ్యా నాయక్, రామకృష్ణ, బీఆర్ఎస్ యువ నాయకులు హరికిషన్ నాయక్, చెరుకూరు సర్పంచ్ రేవతి రాజశేఖర్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ చిన్నానాయక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దండలో..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



తెలకపల్లిలో..



బిజినేపల్లిలో..

• ఎంపీపీ కొమ్ము మధు

నవతెలంగాణ - తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య భవనంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు పరీక్ష ఏర్పాటు కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు నేత్ర పరీక్షలు చేసి వారికి కావలసిన మందులు అద్దాలు అవసరమైన వారికి ఆపరేషన్తో కంటి వైద్యాన్ని అందించనున్నారని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డపాకుల రమేష్, మండల రైతు బంధు అధ్యక్షులు జి మాధవరెడ్డి ఎంపీడీవో చెన్నమ్మ, మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య , పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపసర్పంచి కృష్ణయ్య రైతుబంధు మండల అధ్యక్షులు జి మాధవరెడ్డి, వార్డు సభ్యులు సాయిరాం, తాళ్లపల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆదేర్ల వెంక టేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేస్తున్న కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్, ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవునికి నేత్రం ముఖ్యమని, నేత్ర పరీక్షలు చేయించుకోవాలంటే ప్రైవేట్‌లో ఎంతో ఖర్చు అవుతుందని అందుకో సమే ప్రభుత్వం ఉచిత పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను ఇస్తుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నాగశేషు, కార్మికులు ఇంద్రకంటి బాలస్వామి, చంద్రయ్య, రవీందర్, రాజేందర్, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని లట్టుపల్లి, పాలెం, బిజినేపల్లి గ్రామాల్లోని గురువారం నుండి 13 రోజుల పాటు కంటి వెలుగు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ బి. శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్ కార్డు నంబర్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దూరపు చూపు, దగ్గర చూపు, దృష్టిలోపం ఉన్న వారికి, అద్దాలు అవసరమైన వారికి, కంటిఅద్దాలు అందుబా టులో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్న వారిని గుర్తించి వారికి తదు పరి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ కంటి శిబిరాలను వినియో గించుకోవాలని ఆయన కోరారు. కంటి వెలుగు శిబిరాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ లు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.



పెద్దకొత్తపల్లిలో..

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

• మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే రాబోయేది కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీమంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగాహాజరై ఆయన మాట్లాడారు. సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బీఆర్ఎస్ ధనవంతుల పార్టీ అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో పేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్‌లు విద్యార్థులు చదువుకునేందుకు ఫీజ్‌రియంబర్స్మెంట్ అమలు చేశారన్నారు. నియోజకవర్గంలో ప్రజా పాలన కాదని కాంట్రాక్టర్ పాలన కొనసాగుతుందన్నారు. నియోజకవర్గంలో దళిత గిరిజనులపై అధికార టీఆర్ ఎస్ దాడులను నిరసిస్తూ ఈ నెల 22న బిజినేపల్లి మండలంలో దళిత గిరిజన ఆత్మ గౌరవ సభ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు ఈసభకు తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉస్మాన్, సీనియర్ నాయకులు మల్లయ్యగౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దానం బాలరాజ్, దేవస్వామి, లక్ష్మీనారాయణ ఎంపీటీసీ సభ్యులు తిరుపతయ్య, సర్పంచ్ నరసింహారెడ్డి, నాగసాయిలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ



నవ తెలంగాణ -వెల్దండ

మండలంలోని చెదురుపల్లి గ్రామపంచాయతీ, రావిచెట్టుబావితండా బూతు కమిటీ అధ్యక్షుడు గణేష్‌తల్లి లక్ష్మీ అనారోగ్యంతో మృతిచెందారు. బాధితకుటుంబాన్ని తల్లోజుఆచారి పరామర్శించి ఓదార్చారు. అంతకుముందు బాధిత కుటుంబానికి బీజేపీ మండల ఆధ్వర్యంలో రూ. 10 వేలు అందజేశారు. ఆచారి వెంట బీజేపీ అధ్యక్షుడు యెన్నం విజేందర్ రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు యెన్నం శేఖర్ రెడ్డి, బాలస్వామి, జిల్లెళ్ల జంగయ్యయాదవ్, చిందం కృష్ణయ్య, జక్కులదాసు, అంతిరెడ్డి, మధుసూధరెడ్డి , కొమ్ము వెంకటయ్య, దువ్వాసి రామస్వామి తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ -కల్వకుర్తి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 27 వ వర్ధంతి కల్వకుర్తి పట్టణంలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డులో ఉన్న ఎన్టీరామారావు విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ నాయకులు బం డెల రామచంద్రారెడ్డితోపాటు రాజు గౌడ్, బ్రహ్మం, సతీష్, వజ్ర లింగం ఈశ్వర్ తదితరులు ఎన్టీఆర్‌విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తెలు గు దేశం పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కృషిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి విశ్వ విఖ్యాతనట సార్వభౌముడు నందమూరితారకరామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని ఎన్టీరామారావు విగ్రహానికి టీడీపీ నాయకులు పూల మాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని అమహానుబావుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకు రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ జా ఫర్, జిల్లా సహాయక కార్యదర్శి బాలకృష్ణ, రాము, మండల అధ్యక్షుడు యా దగిరి, అనంతచారి తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో..

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -వంగూరు

ఎస్‌జీటీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను బుధవారం తాసిల్దార్ రాజునాయక్, డిప్యూటీతాసిల్దార్ భీశ్యానాయక్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శశాంక్‌రెడ్డి, రాజేందర్, ఉపాధ్యాయులు దస్రు, ప్రశాంత్, ఫిరోజ్ అన్సారీలు తదితరులు పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో బుధవారం కుర్వ యువ చైతన్య సమితి తెలంగాణ జిల్లా ఇన్‌చార్జి దుడ్డు మహేష్ కుర్వ, బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి.అరవింద్‌చారి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐకమత్యంతో అందరూ కలిసి బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంతో పనిచేసి జనాభా దామాషా ప్రకారం ఏ కులానికి ఎంత విద్యా, ఉద్యోగ ఆర్థిక రాజకీయరంగంలో రావాల్సిన వాట ఉందో వాటిపై పోరాటం చేయాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి జిల్లా ఇన్చార్జి దుడ్డు మహేష్, దివాకర్‌గౌడ్, రాజు, యాదవ్, మహేష్‌యాదవ్, ప్రసాద్‌గౌడ్, నవీన్‌చారి, శ్యాంప్రసాద్, గోపి, రాము పాల్గొన్నారు.



ఎజెండా పూర్తిస్థాయిలో సమర్పించాలి

• అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించాలి
• సగానికి పైగా హాజరు గాని ప్రజాప్రతినిధులు
• జెడ్పీచైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్





నవతెలంగాణ - ఊరుకొండ

మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన పూర్తిస్థాయి సమాచారం ముందస్తుగా ఎజెండాలో పొందుపరచాలని జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎంపీపీ బక్క రాధజంగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి జెడ్పీచైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మండలస్థాయి అధికారులను అభివృద్ధి పనులపై ప్రశ్నించారు. రేషన్ బియ్యం ప్రతి గ్రామంలో, పాఠశాలలో సన్న బియ్యం సరఫరా అయ్యేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధిహామీ పనులు తూతూ మంత్రంగా కాకుండా పూర్తిస్థాయిలో పనులు అమలయ్యేలా గ్రామ సర్పంచ్‌లతో కలిసి అభివృద్ధి పనులు చేయాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రతి గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన నిధులు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు మండల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని, అభివృద్ధి పనులలో ప్రజా ప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇచ్చి అందరు కలిసి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఐదు మంది సర్పంచులు, ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడం గమనార్హం. కార్యక్రమంలో ఎంపీపీ బక్క రాధ జంగయ్య, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఖలీల్ పాషా, తాసిల్దార్ జాకీర్ అలీ, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీవో వెంకటేష్, సర్పంచులు కొమ్ము రాజయ్య, అనిత నాగోజి, శివరాణి హరీష్, శ్రీను నాయక్, ఆంజనేయులు, ఎంపీటీసీలు కలిమిచర్ల గోపాల్ గుప్తా, ఈశ్వరమ్మ ముత్యాలు, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

21న రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఈ నెల 21, 22 తేదీలలో మెదక్ జిల్లా ఇందిరా గాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనబోయే నాగర్ కర్నూల్ జిల్లాజట్టు క్రీడాకారులు ఈ నెల 20న సాయంత్రం 3గంటలకు స్టేడియంలో నివేదించాలని జిల్లా మాస్టర్అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎడ్మశ్రీనుయాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8096410401,9182476069 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

వికలాంగులకు బస్‌పాసులు పంపిణీ



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన వికలాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేస్తుందని అందులో భాగంగా బుధవారం మండలంలోని వెన్న చర్లలో వికలాంగులకుఉచిత బస్సు పాసులను నాగర్ కర్నూల్ బస్ డిపో ఎం ప్లాయీస్ నాయకులు సుదర్శన్, వి సుదర్శన్‌రావు గ్రామంలోని అర్హత కలిగి మంజూరైన బస్సు పాసులను వికలాంగులకు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, కే అశోక్‌రెడ్డి, యువకులు, నైబర్హ్ సెంటర్ లక్ష్మి, వీవోఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

' పనులను వేగవంతం చేయాలి '



నవ తెలంగాణ -ఊట్కూర్

మనఊరు -మనబడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో కాళ్లప్ప అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దపొర్లలో మన ఊరు- మనబడి పథకం కింద ఎంపీ యూ పీఎస్ పాఠశాలలో జరుగుతున్న టాయిలెట్ రూమ్స్ (మూత్రశాలల) నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతగా చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

' కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి '



నవతెలంగాణ- ధరూర్

గద్వాల జమ్మిచేడు వద్ద ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశం లో పాల్గొన్న సంపత్‌కుమార్ గణతంత్ర దినోత్సవం రోజున హత్‌సేహత్ అభియాన్ అనే కార్యక్రమంతో ప్రజలతో మమేకం కావడానికి కాంగ్రెస్‌ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఇదొక సువర్ణ అవకాశమన్నారు. నియోజకవర్గం మొత్తం హత్‌సేహత్ అభియాన్ యాత్రతో గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, శంకర్, నల్లరెడ్డి, బల్గెరా నారాయణరెడ్డి, ఇసాక్, వెంకటేష్, శివ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వెలుగు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నేడు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు గంటలకు అవంచ 10 గంటలకు గంటలకు తిమ్మాజీపేట మధ్యాహ్నం 12గంటలకు పోతిరెడ్డిపల్లి గ్రామంలో రెండో విడతకంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడే వారితో కలిసి సహంపంక్తి భోజనం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, హాజరై విజయవంతం చేయాలన్నారు.

లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్న జెడ్పీటీసీ దంపతులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

సింగోటంలో జరిగే రథోత్సవంలో జెడ్పీటీసీ మేకల గౌరమ్మచంద్రయ్య యాదవ్ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు చేసి రథోత్సవంలో పాల్గొన్నారు. స్వామివారిదర్శనానికి సహకరించిన పూజారులకు, ఆలయ ని ర్వాహకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

వంశీకృష్ణ నోరు అదుపులో పెట్టుకో

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ**

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ సి. వంశీకృష్ణ జీబీఆర్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమలను కించపరిచేలా మాట్లాడడాన్ని మేమం తా ఖండిస్తున్నామని, ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే మహి ళాలమైన మేము తీవ్రంగా ప్రతిస్పందించాల్సి వస్తుందని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ హెచ్చరించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మహిళాముఖ్య కార్యకర్తలు, ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గువ్వల అమల జీబీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా చెం చుపెంటలలో చెంచుల బాగోగులకు ఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తున్న విషయం అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు తెలుసునని మీకు తెలియనిదా అని ప్రశ్నించా రు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ప్రభుత్వ వీప్ డాక్టర్ గు వ్వల బాలరాజు మహిళలకు పెద్దపీట వేస్తూ, మహిళలకు అన్నిరంగాల్లో గౌరవ స్థానం కల్పిస్తూ కీలకమైన పదవులు అప్పగిస్తూ మహిళలకు అభివృద్ధిలో మమేకం చేస్తున్న విషయం మీకు తెలియనిదా అని ప్రశ్నించారు. ఈ 8 సంవత్సరాల కా లంలో నేటివరకు మీ సతీమణి డాక్టర్ అనురాధపై ఒక్క మాట అన్నట్ల యినా మీరు రుజువు చేయగలరా అని ప్రశ్నిస్తూ డాక్టర్ వంశీకృష్ణ ఆత్మ పరిశీలన చేసు కోవాలని సూచించారు. మహిళలపై మాట్లాడేప్పుడు నోరు అదుపులో పెట్టుకో వాలని, వాడే పదాలను ఆచూ తూచి మాట్లాడాలని హితువు చెప్పారు. బల్మూరి ఎంపీపీ వేనేపల్లి అరుణ, అమ్రాబాద్ సర్పంచ్ శారదా, మహిళా నాయకురాళు గౌరవమ్మలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బాలరాజు మహిళలపై మాకు సముచిత స్థానమిస్తూ మమ్మల్ని ప్రతి అభివృద్ధి పనుల్లో భాగం చేస్తున్నారని మీలా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏనాడు చూడలేదని అన్నారు. ఇకనైనా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జీవీఆర్ ట్రస్ట్ చైర్మన్ గువ్వల అమల విష యంలో మీ వైఖరి ఇలాగే కొనసాగితే మహిళాలోకం యొక్క ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీసీ, డ్రైనేజీల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- **కలెక్టర్ వల్లూరు క్రాంతి**

నవతెలంగాణ- ధరూర్

జిల్లా మున్సిపాలిటీపరిధిలో నిర్మించే సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు.బుధవారం కల్లెక్టరేట్ సమావేశంలో టీఎస్ఎంఐ డీసీ, ఎస్‌డీఎఫ్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గద్వాల, వడ్డేపల్లి, అయిజ, అలంపూర్ మున్సిపాలిటీలలో నిర్వహించే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠదామాలు, సబ్‌సెంటర్ల నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తిచేయాలన్నారు. జిల్లాలో ఆడిటోరియం, కమ్యూనిటీహాల్స్, కూరగాయల మార్కెట్, ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధంచేయాలని ఇంజినీర్లకు ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసే మూడు జంక్షన్‌లలో రోడ్ల డివైడర్‌లకు పెయింటింగ్ వేయించి డివైడర్ మధ్యలో మట్టి వేసి పెద్ద మొక్కలు నాటాలన్నారు. పట్టణంలోని బస్టాండు, మార్కెట్‌యార్డ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారు లను ఆదేశించారు. అయిజ 30పడకల ఆస్పత్రి, ఆలంపూర్ వంద పడకల ఆస్పత్రిపనులపై సమీక్షించారు. ఫ్లోరింగ్, ఫర్నిచర్, బెడ్స్, టాయిలెట్లు పనుల న్నీ మార్చి నాటికీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఆయిల్ ఫాం విస్తీర్ణ పథకం కింద లక్ష్యంగా నిర్ణయించిన ఎకరాలలో ఆయిల్‌ఫాం పంటలను సాగు చేసేందుకు ముందుకు వచ్చిన రైతులకు ప్రభుత్వం అన్ని రకాల సబ్సిడీలు అందజేస్తుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కల్లెక్టరేట్‌లోని ఉద్యాన వనశాఖ, వ్యవసాయ అధికారులతో ఆయిల్‌ఫాంసాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో 2022-03 ఆర్థిక సంవత్సరానికిగాను ఆయిల్‌ఫాం విస్తీర్ణ పథకం కింద 4690 ఎకరాలు లక్ష్యంగా ఉందని, 2367 ఎకరాలలో ఆయిల్‌ఫాం పంటలను సాగు చేశారని, ఇంకా మిగిలిపోయిన ఎకరాలలో ఆయిల్‌ఫాం పంటలు సాగుచేసేందుకు రైతులు ముందుకు వచ్చేలా వ్యవసాయ విస్తరణ అధికారులు కృషిచేయాలని, ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి 5 ఎకరాల వరకు లక్ష్యం ఉండగా జనవరి, ఫిబ్రవరి రెండు నెలలకు కలిపి వారికున్న లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ఆయిల్ ఫాం పంటలపై రైతులకు అవగాహన కల్పించి రైతులు ముందుకు వచ్చేలా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వచౌహన్, డీఈ రాఘ వ, జయపాల్‌రెడ్డి, పబ్లిక్‌హెల్త్ విజయభాస్కర్‌రెడ్డి, గోపాల్, రహీం, ఉద్యానశాఖ అధికారి అక్బర్, వ్యవసాయాధికారి గోవిందు నాయక్, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు గద్వాల, అలంపూర్ సంగితలక్ష్మి, సక్రియ నాయక్ పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి



నారాయణపేట టౌన్‌లో..



కృష్ణలో..

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జనవరి 24న రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలకు వచ్చేస్తున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి సజావుగా చేసినట్లు కలెక్టర్ కోయా శ్రీ హర్ష తెలిపారు. కేటీఆర్ రాక సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో ఆర్ అండ్‌బీ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మరికల్ నుంచి పేటకు వచ్చే రోడ్డులో ఎక్కడైనా గుం తలు ఉన్నచో వెంటనే ప్యాచ్‌వర్క్ ప్రారంభించి పూర్తి చేయాలని ఆర్అం డ్‌బీ అధికారులకు ఎకరాల విస్తీర్ణంలో రూ.55 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్, కలెక్టరేట్ కార్యాలయ సముదాయం, ఎస్పీ కార్యాలయం, రోడ్లు తదితర అభి వృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనకు అవసరమైన పెడస్టల్ నిర్మాణ పనులు సకా లంలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆర్ అండ్‌బీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం నర్సింగ్గం, ఈఈ కేవీఎస్ స్వామి, డీఈ రాములు, ఈఈపీఆర్ నరేందర్ ఏఈలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కృష్ణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు రెండో విడత కార్యక్రమానికి గురువారం నుంచి మండలంతోపాటు అన్నిగ్రామాల్లో నిర్వహించేందుకు అన్నివిధాలుగా ఏర్పాటు చేసుకొని అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్‌కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం మండలంలోని పర్యటించి కంటివెలుగు కార్యక్రమం మనఊరు -మనబడి కార్యక్రమపనుల పురోగతిని పరిశీలించారు. మండలంలో రైతు భవనంలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమ సిద్ధతులను పరిశీలించారు. ప్రతిరోజూ 150 నుంచి 200మందికి పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంలో కంటి వెలుగుపై అవగాహన కల్పించి పరీక్షలు చేయించుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. పరీక్షలు నిర్వహించిన వెంటనే వాళ్లకు తగిన కళ్ళద్దాలు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ పరీక్షలు నిర్వహించుకునే విధంగా చూడాలని సూచించారు. అదేవిధంగా మండలంలో హిందూపూర్, గుడెబల్లూర్, మురహరదొడ్డి గ్రామంలో జరుగుతున్న మన ఊరు మనబడి పనుల పురోగతిని పరిశీలించారు ఎంతవరకు పనులు పూర్తి అయ్యేవని గ్రామ సర్పంచ్, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన ఈ నెల లోపల వంద శాతం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్, తాసిల్దార్ బి సురేష్, ఎంపీడీవో శ్రీనివాసులు, విద్యాధికారి లక్ష్మీనారాయణ, సర్పంచ్ దేవేంద్రప్ప, ఖాదర్, గజ్జి ఆంజనేయులు, సమందిత అధికారులు ఉన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

- **డీపీవో మురళి**



నవ తెలంగాణ- ఊట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రతిఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని డీపీవో మురళి అన్నారు. బుధవారం మండలంలోని గ్రామపంచాయతీలో బుధవారం ఏర్పాటుచేసిన కంటివెలుగుపై సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలునిండిన వారు కంటివెలుగులో పాల్గొని కంటిపరీక్షలు చేసుకోవచ్చని సూచించారు. మండలంలోని ఒకటోవార్డు ప్రజలకు నేటినుండి పంచాయతీ భవనంలో కంటిపరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఒకరోజూ ముందు కంటి పరీక్షలు చేసేవార్డులో కంటిపరీక్షపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కంటివెలుగుపై సిబ్బందితో ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఎంపీడీవో కాళ్లప్ప, ఎస్సై రాములు, పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి, వైద్యశాఖసిబ్బంది, ఆశావర్కర్లు, పంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీవర్గీకరణ బిల్లు ఆమోదం కోసం వినతిపత్రం అందజేత



నవతెలంగాణ- ధరూర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం శుక్రవారం పోగుల రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులతో కలిసి బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో గడ్డం కృష్ణా రెడ్డి బీజేపీ రాష్ట్ర సభ్యులు, అయిజ మండలంలోని బీజేపీ కార్యాలయంలో రామచంద్రరెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షుడుకి వేర్వేరు గా కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నా యకులు ఖన్నా మాదిగ, మన్యం మాదిగ, పరశురామ్, రంజిత్, అయిజ మం డల జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు, నాగరాజు, డాక్టర్ రాజు, తిమ్మప్పమాదిగ, రాజు, మహేష్ ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సంతోష్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వెలుగు ప్రారంభం

నవ తెలంగాణ -ఊట్కూర్

మండలంలోని గ్రామ సచివాలయంలో గురువారం కంటివెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, జెడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారా యణరెడ్డి, స్థానిక సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు.

మల్లయ్య కుటుంబానికి న్యాయం చేస్తాం: ఎస్సై

నవతెలంగాణ - తిమ్మాజిపేట



మల్లయ్య కుటుంబానికి న్యాయం చేస్తానని ఆయన మృతికి కారకులైన వారిని పట్టుకుంటామని కుటుంబసభ్యులకు ఎస్సై శంషోద్దీన్ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని గొరిట గ్రామానికి చెందిన మల్లయ్య తన సమీపబంధువుల కారణంగా క్రిమి సంహారకమందు సేవించడం ఈ నెల 16న మృతిచెందిన విషయం తెలిసిం దే. అయితే పోస్టుమార్టం అనంతరం శవాన్ని తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు నింది తులను పట్టుకోవాలని మల్లయ్య కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికులు, కుటుంబ సభ్యులు మల్లయ్య అంతక్రియలు చేసేందుకు అంగీకరించలేదు. ఈ విషయం సీఐ హన్మంతు వరకు వెళ్లడం ఆయన తిమ్మాజిపేట ఎస్సై శంషోద్దీన్‌ను గొరిటకి వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. బుధవారం ఎస్సై తన సిబ్బందితో వచ్చి మృతుడి కుటుంబసభ్యులు, స్థానిక యువకులతో చర్చించారు. అంత్యక్రియలకు వెంటనే ఏర్పాట్లు చేసుకోవాలని ఎస్సై సూచించ డంతో మొదట మల్లయ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిందితులను పిలిపించి మృతుడి కుటుంబానికి సహాయం అందేలా చూస్తానని అందరి సమక్షంలో ఎస్సైహామీ ఇచ్చారు. అందుకు అంగీకరించిన కుటుంబ సభ్యు లు, స్థానిక యువకులు అంత్యక్రియలకు అంగీకరించి బుధవారం ఖననం చేశారు.

ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి



నారాయణపేట టౌన్‌లో..

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

దామరగిద్ద మండలంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరిం చుకొని టీడీపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కందెన్‌పల్లి ఉపసర్పంచ్ రాములు యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభు త్వ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి ధ్యేయంగా పనిచేశా రని, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహానాయకుడని పటేల్ పట్వారి వ్యవస్థనురద్దుచేసి తాసిల్దార్ వ్యవస్థను తీసుకొచ్చిన నాయకుడని కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత గంజ్ టీడీపీ కార్యాలయంలో సెంటర్ సేవకులు ఆయ న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వా స్పత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ కనకప్ప, సమన్వయ కమిటీ సభ్యులు మొగులప్ప, నాగప్ప, వినయ్, మిత్రయాదవ్, రాఘవరావుచౌదరి, భాస్కర్‌రెడ్డి, ఓం ప్రకాష్, గంటనోళ్ల గోపాల్‌యాదవ్, యాబన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఊట్కూర్

మండలంలోని మెయిన్ బజార్‌లో బుధవారం ఎన్టీరామారావు వ ర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మోట్కూర్ మోహన్‌రెడ్డి, నరసింహగౌడ్, మైనార్టీ జిల్లానాయకులు కుర్షీద్ సాబ్, నాయకులు ఊషన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నర్వ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని మండలంలో ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. బీసీ కమ్యూనిటీ భవనం వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలుగు ప్రజానీకానికి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కురుమారెడ్డి, వెంకటేశ్వరరావు, ఆటో రఫీ, వెంకట్రాంరెడ్డి, నరసింహారెడ్డి, ఆటో వెంకటయ్య, శ్రీనివాసరావు, శేఖర్‌యాదవ్, లక్ష్మన్న, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



ఊట్కూర్‌లో..